# సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

- ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేయాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు
- పార్టీలో చేరిన రుద్రవరం యువత



బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు సమక్షంలో పార్టీలో చేరుతున్న రుద్రవరం యువకులు

వేములవాడ రూరల్, నవంబర్ 8: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కారుగుర్తుకు ఓటు వేసేలా ఓటర్లకు అవగాహన కల్పించాలని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు పేర్కొన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో రుద్రవరంకు చెందిన పొన్నాల రాజు ఆధ్వర్యంలో వంద మంది యువత చేరారు. వారికి వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు బీఆర్ఎస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం చల్మెడ మాట్లాడారు. ఎన్నికల సమయం దగ్గరపడుతుందని, ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేయాలని, ఇంటింటా తిరుగుతూ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రైతుబంధు, ఉచిత విద్యుత్, రైతు బీమా, పింఛన్, అన్నపూర్ణ తదితర పథకాలను క్షుణ్ణంగా వివరించి ఓటు అడగాలన్నారు. తెలంగాణకు కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా గెలువాలంటే ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని వివరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు ఊరడి రాంరెడ్డి, సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, నాయకులు మెడికల్ రాజిరెడ్డి, అరుణ్, లచ్చయ్య, ఐక్కయ్య, నాగరాజు, సాయి, విశాల్, నవీన్, అజయ్ తదితరులు ఉన్నారు.

## 3 గంటల కరెంటిచ్చే కాంగ్రెస్సా..

# 24 గంటలిచ్చే బీఆర్ఎస్సా

- ఎవరు కావాలో మీరే నిర్ణయం తీసుకోండి
- సేవ చేసేందుకు వచ్చా.. ఒకసారి ఆశీర్వదించండి
- వేములవాడ అభ్యర్థి చల్మెడలక్ష్మీనర్సింహారావు
- కథలాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం



గంభీర్‌పూర్‌లో చల్మెడకు బతుకమ్మలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

కథలాపూర్, నవంబర్ 8: 'ఎంతోమంది అమరుల త్యాగాలతో.. ఏండ్ల పాటు కొట్లాడి సాధించుకున్న తెలంగాణను దొంగల చేతిలో పెట్టవద్దు. వ్యవసాయానికి కాంగ్రెస్ మూడు గంటల కరెంట్ సరిపోతుందని అంటున్నది. సరిపోతదా..? పొలం పారుతదా..? నేనొక్కటే అడుగుతున్నా.. సాగుకు పుష్కలంగా నీళ్లు ఇచ్చి, 24 గంటల కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ కావాలా.. మూడు గంటలిచ్చి గోస పెట్టే కాంగ్రెస్ కావాలా..? మీరే ఆలోచించుకోవాలి' అని వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు ప్రజలకు పిలుపునిచ్చారు. 'గడప గడపకూ గులాబీ జెండా' కార్యక్రమంలో బుధవారం కథలాపూర్ మండలం గంభీర్‌పూర్, బొమ్మెన, దూలూర్, దుంపేట గ్రామాల్లో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో చల్మెడకు మహిళలు బతుకమ్మలతో, గంగపుత్రులు వలలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో కొట్లాడి సాధించుకున్న రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తున్నదని, సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని కొనియాడారు. అన్నింటా అభివృద్ధి చెందిన తెలంగాణను దొంగల చేతిలో పెట్టి మోస పోవద్దని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సక్రమంగా అందాలన్నా..? రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపాలన్నా మళ్లీ కారు గుర్తుకు ఓటేసి సీఎం కేసీఆర్‌ను మూడో సారి సీఎంను చేయాలని కోరారు. సేవ చేయాలనే ఆశయంతో ముందుకు వస్తున్న తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా చల్మెడను గెలిపించాలని కోరారు.

### నామినేషన్ ఖర్చుల కోసం రూ.10 వేలు

తమ గ్రామంలో ప్రచారానికి వచ్చిన వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావుపై దూలూర్ గ్రామ మహిళలు అభిమానం చూపారు. ఎన్నికల నామినేషన్ ఖర్చుల కోసం రూ.10 వేలు అందించారు. అనంతరం భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ జవ్వాజి రేవతి, జడ్పీటీసీ నాగం భూమయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగప్రసాద్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు బొడ్డు బాలు, సర్పంచులు, ఎంపీటీసీలు పోతు సింధూజ, రాజశేఖర్, పిడుగు లావణ్య, తిరుపతిరెడ్డి, అంబటి లత, పురుషోత్తం, మల్యాల రమేశ్, ఏఎంసీ చైర్మన్ గుండారపు సౌజన్య, గంగాధర్, కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, వైస్ ఎంపీపీ గండ్ర కిరణ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ దాసరి గంగాధర్, వైస్ చైర్మన్ శీలం మోహన్‌రెడ్డి, నాయకులు వర్ధినేని నాగేశ్వర్‌రావు, సోమ దేవేందర్‌రెడ్డి, కల్లెడ శంకర్, గడ్డం భూమారెడ్డి, మామిడిపెల్లి రవి, ఏజీబీ మహేందర్, కేతిరెడ్డి మహిపాల్‌రెడ్డి, చెక్కపెల్లి రాజ్‌కుమార్, రొక్కం హరీశ్‌రెడ్డి, చీటి విద్యాసాగర్‌రావు, మిర్యాల వెంకటేశ్వర్‌రావు, నల్ల గంగాధర్, రమేశ్, స్వామి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్, కిషన్‌రెడ్డి, వేణుగోపాల్, శ్రీహరి, రాకేశ్ ఉన్నారు.

# చల్మెడకు మద్దతుగా ప్రచారం



వేములవాడ రూరల్: అనుపురంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ మ్యాకల రవి

వేములవాడ రూరల్, నవంబర్ 8 : వేములవాడ మండలం అనుపురం, సంకెపల్లి, ఆరెపల్లి, చంద్రగిరి, నాగయ్యపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు మద్దతుగా జడ్పీటీసీ మ్యాకల రవితో పాటు బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మ్యాకల రవి మాట్లాడుతూ వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం చేస్తూ కారుగుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

రుద్రంగి, నవంబర్ 8: రుద్రంగిలోని ఒడ్డెర కాలనీలో బుధవారం ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీ నరసింహారావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు జమీల బేగం, నాయకులు గంగం మహేష్, దయ్యాల కమలాకర్, మాడిశెట్టి ఆనందం, చెప్యాల గణేష్, మాడిశెట్టి ఆనందం, గొళ్లెం నర్సింగ్, మరిగడ్డ సతీశ్, తలారి నర్సయ్య, గెంటె ప్రశాంత్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కారే గెలువాలి.. కేసీఆరే సీఎం కావాలి

- జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ



అహ్మదుషన్‌పల్లెలో చల్మెడకు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, చల్మెడ కూతురు నిహారిక

కోనరావుపేట, నవంబర్ 8: అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తే గెలువాలని.. కేసీఆర్ సారే మరోసారి సీఎం కావాలని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ కోరారు. మండలంలోని మరిమడ్ల పరిధిలో గల అహ్మదుషన్‌పల్లె, వట్టిమల్ల, గొల్లపల్లి, కమ్మరిపేట, భూక్యరెడ్డి తండాలో బుధవారం ఆమె వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు కూతురు నిహారికతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. కేసీఆర్ సర్కారు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకే ఓటేసి చల్మెడను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ వాళ్ల మాటలు వింటే.. అరిగోస తప్పదని హెచ్చరించారు. అరవై ఏండ్ల పాలనలో ఏం చేయనోళ్లు..? ఇప్పుడేం చేస్తారని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి కేసీఆరే ముఖ్యమంత్రి కావాలని వివరించారు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గోపు పరశురాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ గోగు ప్రతాప్‌రెడ్డి, సర్పంచులు అశోక్, ఆరె లత, దివ్య, రాములునాయక్, స్వప్న, ప్రమీల, ఎల్లయ్య, మాజీ ఎంపీపీ మ్యాకల రజిని పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్లీడర్‌గా అంజయ్య బాధ్యతల స్వీకరణ



గాంధీ చౌక్, నవంబర్ 8: సిరిసిల్ల సీనియర్ సివిల్ జడ్జి కోర్టు గవర్నమెంట్ ప్లీడర్‌గా గంత అంజయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వారు జిల్లా జడ్జి ప్రేమలతను మర్యాదపూర్వకంగా కలిశారు. ముస్తాబాద్ మండలం కొండాపూర్‌కు చెందిన అంజయ్య 20 ఏండ్లుగా సిరిసిల్ల కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు. ఆయన నియామకంపై సిరిసిల్ల న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

## మద్దతు ధర పొందాలంటే నిబంధనలు పాటించాలి



ధాన్యం కొనుగోలు ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

కలెక్టరేట్, నవంబర్ 8: వానకాలం వరి ధాన్యానికి కనీస మద్దతు ధర పొందాలంటే రైతులు కేంద్రప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యానాయక్ అన్నారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్‌లో ప్రభుత్వం పౌరసరఫరాల సంస్థ రూపొందించిన ధాన్యం కొనుగోలు ప్రచార పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లాలో వానాకాలం ధాన్యం కొనుగోలుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ధాన్యానికి కనీస మద్దతు ధర పొందాలంటే నాణ్యత ప్రమాణాలు తేమ 17 శాతం, చెత్త తాలు ఒక శాతం, మట్టి పెడ్డలు, రాళ్లు ఒక శాతం చెడిపోయిన, రంగు మారిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం 5 శాతం, పూర్తిగా తయారు కాని, ముడుచుకుపోయిన ధాన్యం 3 శాతం, తక్కువ రకముల మిశ్రమం 6 శాతం ఉండాలన్నారు. కాగా వరిపంట మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్-ఎ రకానికి రూ.2,203, సాధారణ రకానికి రూ.2,183 ప్రభుత్వం అందిస్తుందన్నారు. నాణ్యత ప్రమాణాల ప్రకారం రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి నక్క శ్రీనివాస్, పౌరసరఫరాల మేనేజర్ జితేంద్రప్రసాద్, పౌరసరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి, సహకార అధికారి బుద్ధనాయుడు, ఏపీవో పాపారావు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశం వాయిదా

వేములవాడ రూరల్, నవంబర్ 8: వేములవాడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడినట్లు ఎంపీడీవో శ్రీధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్వసభ్య సమావేశం మండలం పరిషత్ అధ్యక్షురాలు బూర వజ్రమ్మ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభం కాగా ఇద్దరు ఎంపీటీసీలు మాత్రమే హాజరయ్యారు. దీంతో కోరం లేక సమావేశం వాయిదా పడింది. మళ్లీ సర్వసభ్య సమావేశం ఎప్పుడూ నిర్వహించేది సమాచారం అందిస్తామన్నారు.